క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరి : పట్టణంలోని శిల్పా హోటల్ నుంచి తాతానగర్‌కు వెళ్లే రోడ్డు వరకు ప్రధాన రహదారి మార్గంలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పట్టణ విద్యుత్ ఏఈ హరినాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

నేడు చేనేత పథకాలపై సమీక్షా సమావేశం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో మంగళవారం చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో త్రిఫ్ట్, చేనేత మిత్ర, బీమా తదితర పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు జౌళిశాఖ ఏడీ విద్యాసాగర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 21న పట్టణంలోని సుందరయ్య భవనంలో వేముల మహేందర్ వర్ధంతి సందర్భంగా 'భూమి సామాజిక గౌరవం' అనే అంశంపై నిర్వహించనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఎమావేశంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, రాచకొండ రాములమ్మ, సల్లూరి కుమారు, స్వామి, చొక్కా కుమారి, స్వరూప పాల్గొన్నారు.

వలిగొండ : ఈ నెల 21 న నిర్వహించనున్న మహేందర్ వర్ధంతిని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కల్కూరి రామచందర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, దొడ్డి బిక్షపతి, రుద్ర పెల్లి లింగయ్య,కంబాలపల్లి మల్లేశం,కల్కూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు బహూకరణ

భువనగిరి : మండలంలోని తుక్కాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ వికాస్‌లో భాగంగా సోమవారం కంప్యూటర్లను బహూకరించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీకి కంప్యూటర్ అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రావు, సర్పంచ్ నోముల పద్మ, జగన్మోహన్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి నర్సింగ్‌రావు, బాలయ్య యాదవ్, మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఆగశ్వర్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

పాల సేకరణ కేంద్రం ప్రారంభం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో మదర్ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాల సేకరణ కేంద్రాన్ని సోమవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, డైరెక్టర్లు కళ్లెపల్లి శ్రీశైలం, కందాల అలివేల, సర్పంచ్ కానుగు కవిత బాలరాజ్ గౌడ్, ఎంపీటీసీ రేపాక మౌనిక, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి, రాజ్ గౌడ్, రాజీవ్ గౌడ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాల 2001-02 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌చారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతి చెందిన బాల్య స్నేహితులు ఇటుకల రాజేందర్, బుంగ సతీష్, పల్సం సంతోష్‌లను గుర్తు చేసుకుని మౌనం పాటించారు. అనంతరం శ్రీకాంత్‌చారి తల్లి కాసోజు శంకరమ్మ, ఉపాధ్యాయులు పాండు, కిరణ్, పంచాక్షరి, నర్సిరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఎస్ పాఠశాల యాజమాన్యం మహేందర్, జ్యోతి, పంగ ధనమ్మ, శ్రీధర్, వెంపల మహేందర్‌రెడ్డి, వైశాలి, సూర్య పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందజేయాలి

రాజాపేట : రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వమే ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీరబోయిన రాజయ్య, ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్, శ్రీశైలం, నర్సిహులు, కొమురయ్య, సిద్దులు, పర్వతాలు, వీరయ్య, సాయిరామ్ పాల్గొన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలి

భూదాన్‌పోచంపల్లి : రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వీరాభాయికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో లింగారెడ్డి, రాంచంద్రారెడ్డి, మధు, బుగ్గ లక్ష్మయ్య, సాయినాథ్, జగన్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

భావితరాల భవిష్యత్ కోసమే హరితహారం

- జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

చౌటుప్పల్ : భావితరాల భవిష్యత్ కోసమే సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని తంగేడువనంలో నిర్వహించిన హరితోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా హరితహారాన్ని ఉద్యమంలా నిర్వహిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఫారెస్టు రేంజర్ దేవిలాల్, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ : మొక్క నాటి నీరు పోస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి



భువనగిరిటౌన్: మొక్కకు నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

భువనగిరిటౌన్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగన్నగూడెం స్మృతివనంలో నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పాల్గొన్నారు.

భువనగిరి ఖిలాపై..

భువనగిరి : తెలంగాణ రాష్ట్ర ఆవరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా భువనగిరి ఏసీపీ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి ఖిలా పై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖిలా వారసత్వ కమిటీ సభ్యులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ డివిజన్ కార్యాలయంలో..

పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఎస్ఈ శ్రీనాథ్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఈ మల్లికార్జున్, అసిస్టెంట్ ఇంజనీర్లు, జూనియర్ అకౌంట్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ముక్తాపూర్‌లోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయ సమీపంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె. నర్సింహా రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ, మధు, మల్లారెడ్డి, దేవరాయ కుమార్, బలరాం, శ్రీనివాసస్వామి, రాజేశ్, బాలంచంద్రం, గుండ్ల హరిశంకర్, కె. రోషన్, రాజమల్లేశ్, రామేశ్వర్, రాజిరెడ్డి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు. అలాగే జలాల్‌పురం లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక మల్లేశ్ యాదవ్, సర్పంచ్ పర్నె రజిత మల్లా రెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్, ఉపసర్పంచ్ బాలరాజు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : మొక్కకు నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్

ఆత్మకూరు(ఎం): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఏపీఓ బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని సోలీపేట గ్రామంలో సోమవారం హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ మాలిని, సర్పంచ్ పూదూరి నవీన్ గౌడ్, ఈసీ పుష్ప, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపచారి, భాగ్య పాల్గొన్నారు.

బీబీనగర్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ యుగేందర్, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మీశ్రీనివాస్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని లక్ష్మీదేవిగూడెం పరిధిలో గల సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక మహిళా కళాశాలలో సోమవారం హరితోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాండురంగశర్మ, సైనిక్ విభాగం కాప్టెన్ రాఖీ చౌహాన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రూప తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరిత దినోత్సవాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. వావిళ్లపల్లిలో నిర్వహించిన హరితోత్సవంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములు, సర్పంచ్‌లు జక్కిడి పాపయ్య, పాండురంగాం, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, దొంతగోని జంగయ్య పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : హరితోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు

మోటకొండూర్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, సర్పంచ్‌లు వడ్డెబోయిన శ్రీలత, పన్నాల బాయమ్మ, స్వప్నస్కైలాబ్‌రెడ్డి, రాజు, అమరేందర్‌రెడ్డి, మల్ల ఎట్టమ్మ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

రాజాపేట : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బూర్గు భాగ్యమ్మ, గుంటి మధుసూదన్‌రెడ్డి, కర్ల కర్ణాకర్ రెడ్డి, కార్యదర్శులు జమీల్, ఉమేష్ పాల్గొన్నారు.

వలిగొండ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పహిల్వాన్‌పూర్, టేకుల సోమారం గ్రామ నర్సరీల వద్ద నిర్వహించిన హరితోత్సవంలో ఎంపీడీవో గీతారెడ్డి మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గుండాల : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా హరితోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఖలీల్, సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి, ఎంపీటీసీ సుశీల, ఏపీఎం అంజయ్య, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో హరిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌పేటలో నిర్వహించిన హరితోత్సవంలో ఎంపీడీవో కారం ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరె స్వరూప, పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ, ఆశావర్కర్ ఉమ, ఫీల్డ్ అసిస్టెంట్ బాలలక్ష్మీ, రాములు తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్: మహబూబ్‌పేటలో మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ, జెడ్పీటీసీ

ఆలేరురూరల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని కమ్మగూడెంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హరితోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చక్రపాణి, చైర్మన్ శంకరయ్య, వైస్ చర్మన్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలవ్యాప్తంగా హరితోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కక్కిరేణిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి పాల్గొని మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, పిట్ట క్రిష్ణారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, అంతటి పద్మ, ముత్యాల సుజాత,ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, మెట్టు మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మోత్కూరులోని వైజే గార్డెన్ వద్ద, అనాజిపురంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, జెడ్పీటీసీ గోరుపల్లి శారద సంతోష్‌రెడ్డి, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, సర్పంచ్ ఉప్పల లక్ష్మమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు, దేవర నవీన్, శ్రీశైలం, డెంకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : అనాజిపురంలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు



ఆత్మకూరు(ఎం): రాయిపల్లిలో మొక్క నాటుతున్న ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం



రామన్నపేట : హరిత దినోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



బొమ్మలరామారం : మొక్క నాటుతున్న ఎంపీపీ సుధీర్ రెడ్డి, అధికారులు

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

చౌటుప్పల్ : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జాతీయ రహదారి నుంచి మల్కాపురం గ్రామం మీదుగా రూ.1.74కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే లక్ష్యమన్నారు. అనంతరం దశాబ్ది వేడుకల్లో భాగంగా గ్రామంలో నిర్వహించిన హరితోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, ఆంధోల్ మైసమ్మ దేవాలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, ఆర్ అండ్‌బీ డీఈ షహనాజ్, ఏఈ లింగయ్య, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలోని 9వ వార్డులోని మార్కండేయనగర్, ప్రకాశ్‌నగర్, గాంధీనగర్‌లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నివార్డుల్లో మౌలిక వసతుల కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు భోగ భానుమతివిష్ణు, కర్నాటి రవీందర్, మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, కోఆప్షన్‌సభ్యులు జల్ది నర్సింహ, నుస్రత్‌షరీఫ్, సీత వెంకటేశం, మల్లేశ్, సీత శ్రవన్, రాజేశ్వరీ, యాదగిరి, యాదగిరి, దేవరకొండ ఆనంద్, వంగూరి పెంటయ్య, కిరణ్, శ్యామ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి, గూడూరు శివకాంత్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి ,ఎమ్మె లింగ స్వామి, తుమ్మల వెంకట్ రెడ్డి, పెనుమటి మమతా నరేందర్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి,చిట్టెడి వెంకట్ రాం రెడ్డి, ఏనుగు అంజిరెడ్డి వెంకటేశం, సత్యనారాయణ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులతో పాటు పెంచిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిన్నా కృష్ణ ముంతాజ్ బేగం, అనసూర్య, లక్ష్మి, సంధ్య, లలిత్, నర్మల, సునీత, పర్వీన్, వాణి, అరుణ, వసంత, యాదమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



తుర్కపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆస్పత్రుల్లోని రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

అనుమతులు లేకుండా రేకుల షెడ్డు నిర్మాణం

రాజాపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఎలాంటి అనుమతులు లేకుండా కొంద రు వ్యక్తులు సోమవారం రేకుల షెడ్డును ఏర్పాటు చేస్తున్నారు. అనుమతులులేకుండా ఏర్పాటు చేస్తున్న షెడ్డును తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఈ వషయమై పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డిని వివరణ కోరగా షెడ్డు ఏర్పాటుకు అనుమతులు లేవని షెడ్డును తొలగిస్తామని తెలిపారు.

ఒలంపిక్ డేకు రావాలని ఆహ్వానం

భువనగిరి : ఈ నెల 22న నిర్వహించనున్న ఒలంపిక్ డే ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ జిల్లా ఒలంపిక్ కమిటీ చైర్మన్ నాగారం అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం మంత్రి జగదీశ్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో నాతి కృష్ణమూరి, పొన్నగని కృష్ణమూర్తి గౌడ్ ఉన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం 43మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను మండల వైద్యాధికారి యాదగిరి అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్ శ్రీవాణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా వెంకటేష్

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని పీపల్‌పహాడ్ గ్రామానికి చెందిన నల్లెంకి వెంకటేష్, మున్సిపల్ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన ఆవుల ఏసుదాసును నియ మిస్తూ సోమవారం ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోదా రాహుల్ నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయ రామచంద్రం, లింగస్వామి, తాళ్ల రమేష్, అరుణ్‌కుమార్, రాము, గౌతమ్ ఉన్నారు.

సర్పంచ్‌పై చర్య తీసుకోవాలి

బీబీనగర్: గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మండలంలోని జైనపల్లి సర్పంచ్ మోరిగాడి బాలమల్లేశంగౌడ్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ పలువురు వార్డు సభ్యులు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో మట్టిని అమ్మి లక్షల రూపాయలు గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా సొంతానికి వాడుకున్నారని విమర్శించారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

గుండాల : రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అందజేయనున్న రూ.లక్ష ఆర్థికసాయం దరఖాస్తు గడువును పొడిగించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

సంక్షిప్త సమాచారం

వాటర్ క్యాన్ల పంపిణీ

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామస్తులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లను సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, ఎంపీటీసీ కొర్న నరేష్, నారాయణ, యాదగిరి, నాగరాజు, సర్పంచ్ రాంరెడ్డి, రాజాలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను గడపగడపకు చేర్చాలి

మోత్కూరు : కేంద్ర పథకాలను గడపగడపకు చేర్చాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవులు, నరేందర్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలో సోమవారం బీజేపీ మండల కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల ఇన్‌చార్జ్ గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు రాజు, సందీప్, మల్లయ్య, సతీష్, రాము యాదవ్, నర్సిరెడ్డి, దయాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

మోటకొండూర్: బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, జోరుక ఎల్లేష్, చంద్రశేఖర్‌రెడ్డి, చిర్ర రవీందర్, తండ కృష్ణగౌడ్, ఝల్లంల శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ధర్నా చౌక్ ఎత్తివేయడం దారుణం



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ధర్నా చౌక్‌ను ఎత్తివేసి ఆ స్థానంలో మొక్కలు నాటాలని నిర్ణయించడం దారుణమని వివిధ పార్టీలు, పలు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. సోమవారం వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, సీపీఐఎంఎల్ న్యూ డెమొక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కుర్తి సహదేవ్‌లు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వానికి తొత్తుగా మారే అవకాశవాదం తప్పా మరొకటి కాదన్నారు. ప్రజలు తమ గోడును విన్నవించుకునే ధర్నా చౌక్ వద్ద మొక్కలు నాటించడం సరికాదన్నారు. వెంటనే ధర్నా చౌక్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, అనురాధ,బట్టు రామచంద్రయ్య, వెంకటేష్, పాండు, జంగమ్మ, రమేష్, వనం రాజు, పాల్, వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



బహుమతులు అందజేస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం రాజీవ్ యూత్ కప్ 2023 టోర్నమెంట్ ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు టోర్నమెంట్‌లు దోహదపడతాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు చల్లగురుగుల రఘుబాబు, _ సత్యనారాయణ, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సోమయ్య, రవికుమార్, నర్సింహ, రాముల్, అవైస్‌చిస్తీ, వెంకటేశం, ప్రవీన్ ఉన్నారు.

తపాలా కార్యాలయంలో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

భువనగిరి : భువనగిరి పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని సోమవారం అసిస్టెంట్ పోస్టల్ అధికారి భూమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాల శాఖ ఆధార్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మార్కెట్ కార్యదర్శిగా ఉమా మహేశ్వరరావు

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శిగా ఉమా మహేశ్వరరావు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎదుళ్ల వెంకటేశ్వరరెడ్డి పదోన్నతిపై రంగారెడ్డికి వెళ్లారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ సహాయ కార్యదర్శిగా విధులు నిర్వహించిన ఉమా మహేశ్వరరావు పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు.

బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా సంపత్

ఆలేరురూరల్ : బీఆర్ఎస్ ఆలేరు పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శిగా దయ్యాల సంపత్‌ను నియమిస్తూ సోమవారం గొంగిడి మహేందర్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, గడ్డమీది రవీందర్, పత్తి వెంకటేష్, అజయ్ పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ పనులు నిలిపివేత

ఆలేరురూరల్ : పట్టణంలో జరుగుతున్న రైల్వే అండర్‌పాస్ పనులను సోమవారం రైల్వే అండర్‌పాస్ భూ నిర్వాసితులు నిలిపివేశారు. రైల్వే అండర్‌పాస్ నిర్మాణంలో ఇళ్లు, ప్లాట్లు కోల్పోయిన వారిలో ఇంకా 9మందికి నష్ట పరిహారం కింద రావాల్సిన రూ. 76 లక్షలు ఇంతవరకు రాలేదన్నారు. కాగా ఆర్‌అండ్‌బీ డీఈ బిల్యానాయక్, తహసీల్దార్ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ శంకరయ్యలు బాధితులతో మాట్లాడి నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యేను కలిసిన స్వర్ణకార సంఘం నాయకులు

రామన్నపేట : మండలానికి చెందిన స్వర్ణకార సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. మండలకేంద్రంలో స్వర్ణకార సంఘం భవన నిర్మాణానికి సీడీపీ నుంచి రూ. 10లక్షలు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హామీ ఇచ్చారని ఆ సంఘం మండల అధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి తెలిపారు. కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, మారోజు అనంతాచారి, చంద్రశేఖరాచారి, శ్రీనివాసాచారి, శ్రీరామోజు నర్సింహాచారి, రాఘవాచారి, ప్రభాకరాచారి, అంజయ్యాచారి, రామక్రిష్ణ, కనకాచారి, భాస్కరాచారి, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, నరేష్, వేణు మాధవ్ పాల్గొన్నారు.

'అసభ్య పదజాలంతో దూషిస్తే ఊరుకోం'

యాదగిరిగుట్ట: అసభ్య పదజాలంతో దూషిస్తే ఊరుకోమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మల్లాపురం సర్పంచ్ కర్రె వెంకటయ్య అన్నారు. సోమవారం స్థానిక విలేకరులో ఆయన మాట్లాడుతూ విలేకరులతో రాజాపేట మండలం దూదివెంకటపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో బీర్ల అయిలయ్య ఫోన్‌లో సంభాషిస్తూ తనను అసభ్య పదజాలంతో దూషించాడన్నారు. బీర్ల అయిలయ్యకు తనను విమర్శించే అర్హత లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, పాపట్ల నరహరి, బొల్లేరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, మిట్ట వెంకటయ్యగౌడ్, చంద్రంగౌడ్, క్రాంతి కుమార్, శివరాత్రి మహేష్, సదా ప్రవీణ్, సదానందం తదితరులున్నారు.